

# సన్మానం

గరిమెళ్ల వెంకట సీతారాం

అక్కడ అంతా కోలాహలంగా ఉంది.

వేదికమీద మధ్యగా ఓ నాలుగుకుర్చీలు, ఒక టేబుల్, ఒక ప్రక్కగా ఓ స్టాండ్ మైక్, దూరంగా ఉన్న వాళ్ళను కూడా ఆకర్షిస్తున్నాయి.

వేదికకు కొంచెం దూరంలో రెండు చెట్లకు వేళ్ళాడుతున్న లౌడ్‌స్పీకర్లనుండి సుశీల, ఘంటసాల బొంగురు గొంతుకలు వినపడుతున్నాయి. ఏవో పాతరికార్డులు కాబోలు. జనం అక్కడా అక్కడా పల్చగా ఉన్నారు.

ఉన్న ఆ కొద్దిమంది జనం ఏదోవింత జరగబోతున్నట్టుగ సుల్పైనే విదానంగా వేదికవైపు చూస్తున్నారు.

ఓ బెంగాలీరాల్చి శాల్తీ ఒక లెదర్ బెగ్ ఒకఫైలు చంకలో పెట్టుకొని వేదికమీద అటు ఇటు ఓ రెండుసార్లు ఏదో పనిఉన్న వాడిలా మళ్ళా వెళ్ళాడు. నా ప్రక్కగా నుల్చొన్న కళ్ళజోడు' చేతి క్రరాయన్ని అడిగేను 'ఇదేం మీటింగు' అని.

కళ్ళజోడు పై అంచుమీద నుండి నావైపొకసారి, ఒక అరసెకెండు చూసి వేదికవైపు దృష్టి మరల్చేడు ఆ లెదర్ బెగ్ ఫైలు పట్టుకొన్నాయన వేదికమీద మళ్ళా కనపడతాడని కాబోలు.

కొంచెంసేపు నిశబ్దం.

రికార్డులు మారుస్తున్నట్టుగున్నారు. యీసారి పాట వినటానికి కొంచెం అసందర్భంగానే ఉంది.

ఎవరిరచనో మరి.

క. జో. చే. క్రరాయన కొంచెం వేదికి దగ్గరకు జరుగుతున్నాడు.

లె బె. ఫైలు పట్టుకొన్నాయన మాధవపెద్ది, రాణీలపాట మధ్యలోనే ఆపించి మైకుదగ్గరకువొచ్చి మైకుమీద చేతివేళ్ళతో టిక్కు టిక్కు మనిపించి,

కోసారి ఊగి 'సోదర సోదరీ మణులారా! దయచేసి అంతా కూర్చోమని ప్రార్థన. కొంచెం సేపట్లో సభ ప్రారంభం కానున్నది' అని ఎనౌన్సు చేసి పక్కకు తప్పుకొన్నాడు

సగంలో ఆపిన మానవ పెద్ద రాణీల డ్యూయెట్ మళ్ళా ప్రారంభమైంది

పల్చగా ఉన్న జనం చిక్కపడ సాగింది.

ఎక్కువగా స్త్రీలు పిల్లలు కనపడుతున్నారు కూర్చోటానికి జాగాలు వెతుక్కొంటున్నారు

ఓ కంచి చీరె ఆమె వేదిక మీద టేబుల్‌పైన ఉన్న క్లాత్ సరిచేసి వెళ్ళింది.

ఇంతలో ముందున్న వాళ్ళలో కలవరం బయలుదేరింది. కొంతమంది నుల్చొన్నారు కూడా ఏమిటో చూద్దామని.

ఓ కారు ఆగిన శబ్దం.

కారులోంచి దిగిన నలుగురు ఆడవాళ్ళు జె. జే. ఫైలాయన దారిచూపిస్తుంటె వొచ్చి ముందువరస కుర్చీలలో ఆసీనులయ్యేరు.

మళ్ళా వేదికమీద ఒక్కసారి సంచలనం.

ప్రేక్షకులలో నిశ్శబ్దం.

జె. జే. ఫైలాయన, బట్టతలాయన, చెవులు కొరుక్కొన్నారు వాళ్ళిద్దరు కలిసి నైలాన్ చీరెలో అందంగా ఉన్నఅమ్మాయి చెవి కొరికేరు.

ముగ్గురూకలిసి మొజలు సారించి వేదిక మీదనుండి ప్రేక్షకులలోనికి ముగ్గురూ మూడుదిక్కులూ చూసేరు ఉన్నట్టుండి నైలాన్‌చీర అమ్మాయి వేదికమీద నుండి ఓ హైజంపుచేసి - ఒక ధర్మవరంచీరె తల్లిని కౌగలించుకొన్నంత పనిచేసింది వారిరువురు కలిసి జనాన్ని తోసుకొంటూ పోయి, వోపట్టు పావడా అమ్మాయిని వెతికి పట్టుకొని వేదికమీదకు లాక్కెళ్ళి మైకు ముందు నుల్చోపెట్టి, ఆ అమ్మాయి కిరు ప్రక్కల వారిద్దరు బాడీగార్డుల్లా మళ్లె నుల్చొన్నారు ప్రార్థన గీతానికి యీ హంగామా అంతా అని అప్పుడు బోధ పడింది.

'ఇదేం మీటింగు' అని మరో ఇద్దర్ని అడిగిచూసేను. ఎవ్వరికీ తెలిసినట్టుగలేదు.

పాటలు, యీ హంగామా అంతా చూసి, నాలాగే ఎటూ వెళ్లపోతున్నవాళ్లు ఆగి చూస్తున్నారు.

ఆడవాళ్లకు ముందుగానే తెలిసి ఉండాలి. బాగానేతయారై పిల్లా పాపలతో, పాలసీసాలతో మరీ వచ్చేరు.

ఏదైనా బై ఎలక్షన్స్‌లో ఏపార్టీ అయినా ఒక వుమెన్ కేండిడేట్‌ని నుల్చో పెట్టి ఎలెక్షన్ కేంపైన్ చేస్తున్న దేమోనని అనుకొందామంటే ఏ పార్టీ ఫ్లాగ్ కనబడటం లేదు

జె. జే. ఫైలాయన మైకువొద్ద మళ్ళా ప్రత్యక్షం.

సభ ప్రారంభం కానున్నది కామోసు.

'ఇవాల్టి కార్యక్రమానికి మన పట్టణ మ్యునిసిపల్ చెయిర్‌మన్‌గారిని అధ్యక్షత వహించవలసిందిగా కోరుతూ వారిని వేదిక అలంకరించ వలసిందిగా మీ అందరి తరఫున ఆహ్వానిస్తున్నాను'

యివాల్టి కార్యక్రమం అంటాడెగాని, ఆ కార్యక్రమం ఏమిటో చెప్పేడు కాదు బహుశా ఆ వొచ్చిన వాళ్ళందరికి ముందే తెలిసి ఉంటుంది.

చెయిర్‌మన్‌గారు వేదిక మీదకు వెళ్తున్నారు.

యీసారి చెయిర్‌మెన్‌గా శెట్టిగారు ఎలెక్ట్ అయినట్టుగుంది. బహుశా స్వజాతివాళ్ళంతా కలిసి కట్టుగా పనిచేసి ఉండాలి.

శెట్టిగారు హుందాగానే జరీకండువా అదీ వేసుకొని మరీ వొచ్చేరు.

వేదికమీద ఏ కుర్చీలో కూర్చోవాలో శెట్టిగారికి ఎవరో చూపెట్టేరు కూడా.

అతనిమెళ్లో పూలదండ.

అందరూ చప్పట్లు.

శెట్టిగారు మెళ్లో పూలదండ తీసి వేయలేదు ఓసారి వాసన చూసుకొని అలానే ఉంచుకొన్నారు హరిదాసు మల్లె.

జె. జే. ఫైలాయన మళ్ళా మైకు వొద్దకు వొచ్చి—

'మా సన్మాన ఆహ్వానం అంగీకరించి విచ్చేసిన శ్రీమతి మహాలక్ష్మమ్మగారిని వేదిక అలంకరించ వలసిందిగా కోరుచున్నాను'

సదరు మహాలక్ష్మమ్మగారు వేదిక మీదకు వెళ్తున్నప్పుడే స్త్రీ ప్రేక్షకులలో ఉద్రేకం పుట్టింది అదే పనిగా చప్పట్లుకొట్టటం ప్రారంభించేరు

మహాలక్ష్మమ్మగారి మెళ్లో పూలదండ.

చప్పట్లు యింకా ఏ క్షణమైనా ఒక టెన్నం నిముషం తర్వాత చప్పబడ్డాయి.

యిప్పుడు తెలిసింది. యీ మహాలక్ష్మమ్మగార్కి సన్మానమన్నమాట. కాని ఆ సన్మాన మెందుకు జరుగుతుందో బోధపడలేదు మరో ఇద్దరు, ఒక ఆడ, ఒక మగ, మైకులో ఆహ్వానం లేకుండానే వేదికమీద వివర కుర్చీలను అలంకరించేరు. బహుశా, వారు, ఈ మీటింగు ముఖ్య కార్యకర్తలై ఉంటారు శెట్టిగారు లేచేరు.

మైకు ఎడ్జస్టు చెయ్యబడింది.

శెట్టిగారు దగ్గరు

ప్రేక్షకులవైపు చూసేరు.

జె. జే. ఫైలాయనవేపు చూశేరు.

అతను దగ్గరకు వొచ్చేక అతనితో గుసగుసలాడేరు.

అతను వెళ్లేడు

మళ్ళా శెట్టిగారి దగ్గు.

'సోదర సోదరీ మణులారా! నిజంగా యీ నాడు పండుగదినం'

శెట్టిగారు, శెట్టిగారిలా మాట్లాడ లేదు రిహైయిర్‌డ్‌గానే ఉంది. యిప్పటికప్పుడే చాలా మీటింగులలో మాట్లాడే ఉండవచ్చు లేదా ఇంటిదగ్గర ఓ పంద సార్లైనా రిహార్సల్స్ చేసి ఉండవచ్చు.

'తెలుగు వారపత్రిక నిర్వాహకులు ఎర్గం వారు యీ సంవత్సరం జరిపిన ఉగాది నవలల పోటీలలో శ్రీమతి మహాలక్ష్మమ్మ గార్కి మొదటి బహుమతి రావటం మన కందరికి ఎంతో ఆనందంగా ఉంది. మహాలక్ష్మమ్మగారు మనపట్టణానికి చెందటం మన కందరికి ఓ గర్వ కారణం. వారికి మనం సన్మానం చెయ్యటం గంధ్రునకు నూలుపోసు మాదిరి, తెలుగు సాహిత్యానికే ఓ చిన్న చేయూత ఇస్తున్నామన్నమాట. వారి నవల అదే వారపత్రికలో ధారావాహంగా రావటం మీకందరికి తెలుసు. నేను పనుల ఒత్తిడివలన చదవలేదు; గాని మా ఇంట్లో అంతా చదివి ఎంతో మెచ్చుకొన్నారు వారికి ఇంత చిన్న వయస్సులోనే పేరు ప్రఖ్యాతులు రావటం, మంచి భవిష్యత్తుకు నాంది అని నేను వేరే చెప్పనవసరంలేదు. వారికి మన అందరి శుభాకాంక్షలు అందచేస్తున్నాను వారినిగురించి రెండు మాటలు చెప్పవలసినదిగా శ్రీమతి పుల్లారెడ్డిగారిని కోరు

తున్నాను

అందరూ చప్పట్లు.

మళ్ళా మైకు ఎదురుగా మౌనం.

శ్రీమతి పుల్లారెడ్డిగారి పైట రెప రెపలు—గొంతుగ సవరింపు

'అధ్యక్షుల వారికి, కార్యకర్తలకు, సాహితీప్రియులకు; నా హృదయపూర్వక నమస్కారములు. యీ అఖండ సన్మానం ఎందుకు ఏర్పాటు గావించబడినదో అధ్యక్షులవారు వారి ప్రారంభ ఉపన్యాసములో మీ కందరికీ తెలియపర్చేరు యీనాడు మహాలక్ష్మమ్మగారికి సన్మానం జరుగుతుందంటే, యీ సన్మానం ఒక్క మహాలక్ష్మమ్మగారికే కాదు యావత్ స్త్రీ ప్రపంచానికి చెందుతుంది. రచయితలు, రచయిత్రులు కోకొల్లలుగా ఉన్న యీ రోజులలో ఒకానొక రచయిత్రి తన మొట్టమొదటి నవలకే బహుమతి కొట్టేయటం మా స్త్రీలందరికీ ఎంతో గర్వంగ ఉంది స్త్రీజాతికే వన్నె తెచ్చేరు వీరు స్త్రీ ప్రపంచంలో సింగరేణి మణిపూస అంటె అతిశయోక్తి కాదేమో. వీరు బాల్యంనుంచి తెలుగు సాహిత్యానికి ఎంతో సేవచేస్తున్నారు తెలుగు సాహిత్యం వీరికి ఎంతో ఋణపడి ఉంది. రత్నాల్లాంటి వీరికథలు, మణిపూసల్లాంటి కథానికలు, అనేకం, తెలుగు వార, మాస పత్రికలలో ప్రచురింప బడినవి వారిని గురించి ఏం చెప్పినా ఏం చెప్పదలచుకొన్నా తక్కువగానే ఉంటుంది. వీరి రచనలు పిల్లా పాపా మొదలుకొని వయస్సు మళ్లిన వృద్ధులవరకు ఆడా మగా తేడా లేకుండా ఎంతోమంది ఆపేక్షతో చదవడం నేను గమనించేను ఎంతోమంది మగరచయితలు వీరి రచనా విధానాన్ని అనుసరించటానికి ప్రయత్నించటం నాకు తెలుసు శ్రీమతి మహాలక్ష్మమ్మగారు ఇంకా ఇంకా ఎక్కువ రచనలు సాగించి తెలుగు సాహిత్యాన్ని ఒక ఉన్నత పదవికి తీసుకెళ్తారని ఆశిస్తూ నేనింతటితో ముగిస్తున్నా'

నేనుకూడా రచయితను రచనలో నాకున్న అభిరుచివల్ల ఇతర రచయితలు వ్రాసిన అనేక కథలు చదివేను. సదరు మహాలక్ష్మిగారు అనేక కథలు వ్రాసినట్టుగ తల్లి ఒడిలోనుండి తెలుగు సాహిత్యానికి సేవచేస్తున్నట్టుగ శ్రీమతి పుల్లారెడ్డిగారు వివరించేరు యీ ఒక్క నవల మినహా యీవిడ రచన ఎక్కడా చూసినట్టుగ జ్ఞాపకం రావటంలేదు బహుశా అందరూ చప్పట్లు కొడుతున్నారు

చప్పట్లు కొట్టడంలో మొగాళ్లు ఎందుకు పాల్గొనలేదా అని ఉరుముతూ చూస్తుంది ఒక ఇల్లాలు మొగళ్లవైపు ప్రేక్షకులనుండి ఏవో చీట్లు వేదికమీద ఉన్న శ్రీమతి మహాలక్ష్మమ్మగారికి చేరేయి. ఏమైనా ప్రశ్న పరంపరలు కామోసు. ఇప్పుడిదొక అలవాటై పోయింది ప్రతి మీటింగులో. చప్పట్లు చల్లారనేలేదు

తర్వాత నక్తు శ్రీమతి మనోరమ మైకువద్దకు వొచ్చేరు యీవిడ్ని యింతకు ముందు నాలుగైదు మీటింగులలో మాట్లాడుతుండగా చూసేను యీ పట్టణంలో యీవిడ ప్రొఫెషనల్ ఆరేటర్ కామోసు


చప్పట్లు చల్లారనేలేదు

ఆవిడ ఉపన్యాసం ప్రారంభించింది. ఏం ప్రారంభించిందో ఏమో చప్పట్లు చల్లారేయి

'1967-69 సంవత్సరములో మూడు ముఖ్య వారపత్రికలలోను నాలుగు మాసపత్రికలలోను ముద్రించ బడిన మొత్తం ఇరవైఆరు సీరియల్ నవల్సులోను ఇరువైరెండు సీరియల్స్ వ్రాసినవారు రచయిత్రులే అంటే మీరు ఆశ్చర్య పోతారేమో కాని ఇది వాస్తవం. అదే సంవత్సరములో పై మూడు ముఖ్య వారపత్రికలలో ప్రచురింపబడిన మొత్తం 502 కథానికలలో 368 కథానికలు రచయిత్రులు వ్రాసేరంటే మీరంతా ఇంకా ఆశ్చర్యపోతారు కాని ఇదికూడా వాస్తవమే'

యీ మనోరమగారు స్టాటిస్టికల్ యనాలిసిస్ చదివినట్టుగుంది.

'సాహిత్య ఎకాడమీ మొట్టమొదటి ఎవార్డులు తెచ్చుకొన్న వారిదుర్వురు రచయిత్రులే అది మింగుడుపడలేని చేదు నిజం. ఎవరు ఒప్పుకొన్నా ఒప్పుకొనక పోయినా కొ. కు., రా. వి. శా. లలాంటి వాళ్ళు రచయిత్రులలో కనీసం మూడుజన్మలు అయినా ఉంటారు సాహిత్యంలో విప్లవం తీసుకొచ్చింది స్త్రీ రచయిత్రులు ఆధునిక కథానికా సాహిత్యానికి ఒరవడి పెట్టేసినారు, రచయిత్రులే కథా విధానంలో కొత్త పుంతలు తొక్కినారు, చూపెట్టినవారు కూడా రచయిత్రులే. తెలుగు సాహిత్యాన్ని ఉన్నత పదవికి తీసుకెళ్లి ఇంటా బయటా కూడా మన సాహిత్యానికి పేరు ప్రఖ్యాతులకు కారకులు రచయిత్రులు. అసలు తెలుగు సాహిత్యానికి



వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్



"బ్రాజా"
(హోవిరాతో)
3 బ్యాండ్, ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టరును నెలకు రు. 5/- వంతున చెల్లించే పద్ధతిన పొందండి. ప్రతి గ్రామమునకు, నగరమునకు పంపగలము. నేడే వ్రాయండి
HIND AGENCIES (67)
Kolhapur Road, Delh-17-

# తెల్లమచ్చలు

ఇదికూడా తెల్లమచ్చలను పోగొట్టుటలో ఇతర మందులకు సమానమేనని మీరు నిస్పృహ చెందేటట్లయితే వెంటనే మాకు శాంపిల్‌నకై వ్రాయండి. లాభం పొందినతర్వాతనే డబ్బు పంపండి. నమ్మకంలేనివారికి ఫార్ములా మాత్రమే పంపెదము. ఉచితంగా ఇస్తామనే ఆకర్షణీయమైన ప్రకటనలు చూచి మోసపోవద్దు
Western India Co. (V·N)
P.O. Katri Sarai (Gaya)

కాలెండర్ ఏజెంట్లు కావలెను
ఈ యేడాది మా రేట్లు భారీగా తగ్గించినాము
14×22 సైజు పూర్తి క్యాలెండర్ల ఖరీదు
1000 కాపీలు రు. 220 మాత్రమే.
అయినాకూడా ఏజెంటు కమిషన్ 30% ఇవ్వబడును మీరు తేలికగా ఆర్డర్లు పొంది విరామ సమయంలో
అదనంగా డబ్బు సంపాదించవచ్చు
200 ఆకర్షణీయమైన డిసైనులు గల ఆల్బమునకు రు. 20/- పంపండి
SIVAKASI CALENDARS SIVAKASI

QUOTEQUIZ
FIRST CHOICE OF ALL QUIZ LOVERS
ONLY 15 CLUES
FABULOUS PRIZES
SPECIMEN COPY OF WEEKLY FREE
QUOTEQUIZ (P) LTD.
BOMBAY-19 DD

# సన్మానం

మూల విరాట్టులు స్త్రీ రచయిత్రులు ...'

ఏమిటి యీ విడ దబాయింపు, ఒక్కటే గేన్ కొట్టేస్తున్నాది. కథానికా సాహిత్యంలో చైతన్యం తీసుకొచ్చింది రచయిత్రులా? అసలు నన్నడుగుతే యీ డబ్బా వాయించుకొంటున్న రచయిత్రులందరూ వారు ఏదైనా కథ వ్రాసేముందు కొ. కు, రావిశాస్త్రి కథలు బట్టీ పెట్టడం ఎంతైనా అవసరం. మన కథలకు బయట ప్రపంచంలో పేరు ప్రఖ్యాతులకు కారకులు స్త్రీలా? ఆవిడ ఇంకా దంచేస్తున్నది.

'రచయితలకంటె రచయిత్రులే ఎక్కువ సాహిత్యకృషి చెయ్యగలగటానికి కారణమేమిటి? రచయిత్రుల రచనలే పాఠకుల ఆదరాభిమానములు పొందటానికి కారణం ఏమిటి? యీ మగ రచయితలకు ఒక అపోహ ఉంది. యీనాడు రచయిత్రులకు సంపాదకులనుండి ప్రోత్సాహం లభిస్తున్నదని. అది తప్పు అభిప్రాయము రచన బాగా లేనప్పుడు సంపాదకులు ఎందుకు ప్రోత్సాహమిస్తారు అలా తక్కువసాయి రచనలకు ప్రోత్సాహమిస్తే, వారు తమ పత్రికల నెంతకాలం నడపగలరు! ఒక విధంగా చూస్తే యీనాడు పత్రికలు, రచనలకు కొలత బద్దల్లాంటివి. ఒకానొక రచన పత్రికలో స్థానం సంపాదించుకొన్నదంటె ఆ రచన సాహితీ ప్రపంచంలో కూడా స్థానం సంపాదించుకొన్నట్టే. మగవాళ్లలో యింకో అపోహకూడా ఉంది స్త్రీలకు తీరిక ఎక్కువ. అంచేత వాళ్లేమైనా అలా వ్రాసేస్తుండవచ్చు అని. ఇలాంటి అసందర్భమైన ఆలోచనలు తమను తాము సమాధాన పెట్టుకోడానికి మినహా వాస్తవంగా నిజంగావు

'యీనాడు మహాలక్ష్మమ్మగారికి మనం సన్మానం చేస్తున్నాం అంటే, యీ సన్మానం యావత్ రచయిత్రీ వర్గానికి మనం అందచేస్తున్న ప్రోత్సాహం అని గుర్తించి ప్రచురింప వలసిందిగా, ఇక్కడ ఎవరైనా పత్రికా విలేఖరులుంటే వారికి నా విజ్ఞప్తి. మన యీ ప్రోత్సాహం అందుకొని మహాలక్ష్మమ్మగారే కాకుండా యితర రచయిత్రులుకూడా ముందుముందు యింకా మంచిమంచి రచనలుచేసి పాఠకలోకాన్ని ఉర్రూతలూరేగించగలరని ఆశిస్తూ నేనింతటితో ముగిస్తున్నాను'

అందరూ చప్పట్లు.

కొంపతీసి యీ మనోరమగారు ఏదైనా పార్టీ క్యామెడ్ కాదుకదా అని అనుమానం కలిగింది నాకు

వాచి చూసుకొన్నాను

యీసారి చప్పట్లు ఐదు విమిషాలు గడిచేయి.

సదరు సన్మానగ్రహీత మహాలక్ష్మమ్మగారు మైకువొద్దకు వచ్చేరు.

చల్లారిపోతున్న చప్పట్లు చావుతెలివి మాదిరి మళ్లా ఒక్కసారి ఆకాశాన్నందుకొన్నాయి.

మహాలక్ష్మమ్మగారు ప్రేక్షకులవైపు ఓ అరనిమిషం చూసేరు. దగ్గలేదు.

మైకు టిక్కుటిక్కు మనిపించలేదు.

ఒకే కూటమికి చెందినవాళ్లం గాబట్టి నాకుకూడా కొంతమంది రచయిత్రులతో పరిచయం కలదు. కాని వేదికపై రచయిత్రిని చూడటం ఇదే మొదటిసారి. స్థూలంగా చెప్పాలంటె మహాలక్ష్మమ్మగారు సంసార పక్షంగా ఉన్నారు. ఆడంబరం లేదు. బహుశా బహుమతు లందుకోగానే ఎవరైనా నిరాడంబరంగానే తయారవుతారేమో.

'సభాపతికి, సాహితీప్రియులకు, నా నమస్కారములు. యీ అఖండ సన్మానం అందుకోవటంలో నాకేం చెప్పాలో ఎలా చెప్పాలో తెలియటంలేదు. నామీద మీకున్న ఆదరాభిమానాలకు మీకందరికి మొదట నా కృతజ్ఞత చెప్పుకోవాలి సన్మానానికి మొదట నా అంగీకారం అడిగినప్పుడు ఒప్పుకొనటమో మానటమో తేల్చుకోలేకపోయి, చివరకు ఒప్పుకొని ఇప్పుడు మీ ముందున్నాను నిజం చెప్పాలంటె నేను యీ సన్మానానికి తగను అందుకు కారణం చెప్తాను కారణం చెప్పేముందు మీనుండి నేను క్షమాపణ కోరుకోవాలి. క్షమాపణ ఎందుకో కూడా మీకు తెలియపరుస్తాను. యీ సన్మానం ఇంత బ్రహ్మాండంగా జరుగుతుందని, నేను చెప్పే మాటలకు యింతమంది ప్రేక్షకులు ఆత్రుతతో ఉంటారని ఊహించక పోవటం నా తప్పే. నాయందు మీకున్న ఆదరణ

'అభిమానం చూసేక నిజం దాచకుండా మీముందు ఉంచాలన్న నిశ్చయానికి వచ్చేను. ఆ నిజం ముందే చెప్పక పోవటానికే మీనుండి క్షమాపణ కోరుకొంటున్నాను. ఆ నిజం చెప్పేముందు మా శ్రీవారిగురించి రెండుమాటలు ఇక్కడ చెప్పటం అవసరం.

'వారికి గత పది సంవత్సరములుగా క్రాస్‌వర్డ్ పజిల్స్ సాల్వ్‌చేసి పంపటం ఒక హాబీ అయింది. వారు ఎంతో శ్రమ పడి సాల్వ్ చేసేవారు ఒక్కొక్కరాత్రి రెండు గంటలువరకు డిక్షనరీ దగ్గర పెట్టుకొని కూర్చొనేవారు. యింత శ్రమ పడి సాల్వ్ చేసినప్పటికి ఒక్కసారికూడా మావారికి కట్టిన రూపాయికూడా తిరిగి రాలేదు.

'అదేమాదిరి వారికి, వివిధ జీవిత దృక్పథాలను తీసుకొని, వివిధ మనస్తత్వాల పాత్రలను సృష్టించి చక్కటి నవల్సు వ్రాయటం కూడా అలవాటు. ఆ వ్రాసిన నవల్సు పత్రికా సంపాదకులకు పంపితే అనకొన్న టైమ్‌కన్న ముందుగానే అవి తిరిగి వొచ్చెయ్యటంకూడా మామూలై పోయింది. పత్రికా సంపాదకు లెవరైనా దీపావళి పోటీలుగాని, ఉగాది నవలల పోటీలుగాని నిర్వహిస్తే, మావారు, పోటీలో పాల్గొనలేకుండా ఉండలేక పోయేవారు. అవికూడా తిరిగి వొచ్చేవి.

'ఆఖరకు విసుగెత్తి ఒకసారి క్రాస్‌వర్డ్ పజిల్ సాల్వ్ చేసి నాపేరుమీదుగా పంపేరు. అంతే పదేళ్లలో మొట్ట మొదటిసారిగా వారికి నూరు రూపాయిలు బహుమతి వచ్చింది. దానితో వారికి దిగజారిపోతున్న ఉత్సాహంమళ్లా బలం పుంజ కొంది. తనపేరులోకన్న నాపేరులో ఏదో మహత్తరశక్తి ఉందని ఓ పిచ్చి నమ్మకం కుదిరింది. ఆ నమ్మకమే యీ సారి ఉగాది నవలలపోటీకి నాపేరు మీదుగా ఒక నవల-పంపటానికి కారణ హేతువైంది. వారినమ్మకం వృధాపోకుండా ఆ నవల బహుమతి అందుకొంది. బహుమతి అందుకొన్నాక కూడా నిజం దాచకుండా, సంపాదకులకు చెప్పేద్దామా అని మేమిరువురం తర్జనభర్జనకూడా చేసేం. అయితే అప్పటి కప్పుడే ఆ నవల పత్రికలో సీరియల్‌గా ప్రారంభించింది. ఇంక అప్పుడు నిజం ఒప్పుకొంటె మరికొన్ని, కొత్తసమస్యలు ఉత్పన్నవౌతాయి. అందుచేత, ఏం చెయ్యాలో తెలియక, తుదకు ఏం చెయ్యలేక ఊరుకొన్నాం. కాని ఇప్పుడు యీ సన్మానం చూసేక పాఠకలోకాన్ని మభ్య పెట్టకుండా నిజం వారిముందు ఉంచడానికే నిశ్చయించుకొన్నాను నిజం ఒప్పుకొనకపోతే, అడ్డాలలోనుండి సాహిత్యానికి సేవకాదుగదా ద్రోహం చేసిన దాన్ని అవుతాను యీ విషయంలో సంపాదకులను, పాఠకులను మభ్యపెట్టడం మా తలంపు గాదని, ఒకానొక సంఘటన, పేర్లమీద నమ్మకం దీనికంతటికి కారణమైందని మీరందరూ గ్రహించి, మమ్మల్ని క్షమిస్తే మాకు మనశ్శాంతి లభిస్తుంది. మీరు చేసిన యీ సన్మానం పరోక్షంలో ఉన్న మా శ్రీవారికి చెందుతుంది...' మహాలక్ష్మమ్మగారు ఏదో చెప్తున్నారు.

మీటింగు అయిపోలేదు.

కాని యీ సన్మానం ఫార్సుగురించి మా ఆవిడకు ఎంత వేగంగా చెప్పేద్దామా అని ఇంటికి బయలుదేరేను నా ప్రక్కగా ఒక కారు శరవేగంతో వెళ్లటం ఆ కారులో ఇందాక మాట్లాడిన ప్రొఫెషనల్ ఆరేటర్ శ్రీమతి మనోరమ ఉండటం గమనించేను. ●

డాక్టర్ కబుర్లు

## మధుమేహం ఉన్నవారికి సహాయపడటం ఎలా?

ప్రతివారికీ మధుమేహం వున్న వారెవరో ఒకరు తెలిసి ఉంటారు ఇటువంటి వారు ఇన్సులిన్ తీసుకుంటూఉంటారు కొందరికి ఇన్సులిన్ తీసుకున్న తర్వాత కొన్ని గుణాలు రావచ్చు ఈ గుణాలు భయం కలిగించేట్లు ఉంటాయి అవి వచ్చేవారికి సాయం చెయ్యటం ఎలాగ ?

ఈ గుణాలు – హఠాత్తుగా జబ్బు చేసి నట్లుంటుంది, పాలి పోవచ్చు, చర్మం తేమగా అవవచ్చు, చెమటలు పట్టవచ్చు, నాడి వేగం కావచ్చు, కంటి పాపలు పెద్దవి కావచ్చు, వణుకు కూడా పుట్టవచ్చు

ఈ గుణాలు వచ్చిన మనిషి తెలివితో ఉంటే కొంచెం చక్కెర, బెల్లం, పళ్లరసం – తీపిది ఏదయినా సరే, ఇవ్వాలి ఎందరో రోగులకి ఇది తెలుసు కాబట్టి తమతో కొంతతీపిపదార్థం ఉంచుకుంటూ ఉంటారు.

తెలివి తప్పిఉంటే డాక్టరుని పిలవాలి తాగటానికి ఏదీ ఇవ్వరాదు (గొంతుకకి అడ్డం పడవచ్చు) ఇంతలో బుగ్గలో చిటి



2.

కెడు చక్కెర లేక కొంతధక్కెర పానకం ఉందవచ్చు. ఆదక్కెర వల్ల స్పృహ మెల్లిగారావచ్చు. డాక్టరు ఇంజక్షన్‌వల్ల 'షాక్' రాక పోవచ్చు.

హెచ్. ఎల్. హెర్జెన్‌సోన్
(కాపీరయిటు)